# గాయకుని అవమానం

ఆ ఆస్థానంలో కలకలము బయల్దేరింది. ఆస్థానగాయకుడు ఆగీతము పాడట్ట అని చెప్పుకున్నారు సేవకుడిదగ్గర్నుంచి మంత్రిదాకా. రాజుగారి జన్మదినోత్సవము బ్రహ్మాండంగా జరపాలని ప్రయత్నాలు చేస్తున్నారు.

రాజుగారికి తెల్సింది గాయకుడు ఆనాడుకూడా ఆ గీతము పాడడని. ఆ గీతము గాయకుడే స్వయముగా రచించాడు. రాగములోకలిపాడు. అది అతనే పాడగలడు. అప్పుడే విన్నవారు తన్మయత్వంతో నృత్యముచేయగలరు.

అసలాగీతమే గాయకునికి ఆస్థానంలో ప్రముఖస్థానము సంపాదించిపెట్టింది. రాజుగారి మనస్సు కలతచెందినప్పుడు గాయకుని పిలిపించి పాడించుకునేవాడు. రాజుగారికి గాయకునిమీద యెంతో అభిమానము.

'ఎందుకు పాడట్ట'—యిదే అందరు అనుకున్నారు.

'రాజుగారికి కోపము వస్తుంది. అది హద్దులు దాటితే యెటుపోతుందో చెప్పలేము' అన్నాడు మంత్రి గాయకుని పిలిపించి.

రచన :
చావలి
వెంకటశాస్త్రి

'ఇంతే కద' అన్నాడు గాయకుడు వికటముగానవ్వి. రాజుగారి మనస్సు చివుక్కుమంది. జన్మదినోత్సవములో యింక హంగేం వుంటుంది అనుకున్నారు రాజుగారు. ఆనాడు గాయకుని సర్వం వినాలని కుతూహలపడ్డ జనానికి పూర్తిగా నిరుత్సాహము కలిగింది.

గాయకుని పిలిపించారు రాజుగారు. ''పాడవా'' అన్నాడు.

''పాడదల్చుకోలేదు క్షమించండి'' అన్నాడు గాయకుడు.

''ఎందుకని''

''నాకట్లాతోచింది. నామనస్సుకు విరుద్ధంగాపోలేను''

''నేనూ పెద్దవాణ్ణయిపోతున్నాను. ఇదే నా ఆఖరి జన్మదినోత్సవం అనుకుంటున్నాను. ఈ సందర్భములో కొంత భూమితో నిన్ను సన్మానము చేయాలనుకుంటున్నాను. నామాట తీసివేయబోకు'' అన్నారు రాజుగారు గాయకునిమీద గల అభిమానం పురస్కరించుకుని మరేమీ అనలేక.

"క్షమించండి"—గాయకుడు వెళ్ళి పోయినాడు.

ఇది మంత్రికే అవమానంగా తోచింది. గాయకునిమీద కసిపూనాడు.

"ఉరిశిక్ష" అన్నాడు మంత్రి రాజుగారితో.

"ఎవరికి"

"గాయకునికి"

"దేనికి"

"రాజధిక్కారానికి"

ఇది ధిక్కారముగాదు, నేనే అడిగాను. కాదన్నాడు"

"తమరు మరొకవిధంగా..."-రాజుగారి తరహాచూచి మంత్రి మాట్లాడలేక పోయినాడు.

"అతని నేమన్నా బలవంతపెట్టే అతని స్వేచ్ఛను అవమానించవలసినవాళ్ళ మవుతాము. మరి నా పరిపాలనకూ నా తాతల పరిపాలనకూగల వ్యత్యాసం యేమిటి"


క్రొత్తరకాలు! క్రొత్తపోకడ!










స్వచ్ఛమైన బంగారు - కావలసినప్పుడు
సొమ్ము చేసుకొనవచ్చును.

ఈ నగలు బంగారు గిల్టువేసినవికావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడగబడియుంది. కొద్దిఖరీదుకే ఎక్కువ నగలొస్తాయి.

మా కొతాదారులందరు మా టి. సి. యన్. గోల్డన్ మెటల్ నగలు కొన్నిసంవత్సరాలయిన తరువాత కాంతి తగ్గుచున్నవి. అట్లులేకుండా చేయవలసినదని వ్రాసిన లేఖలకు మేము యీ జీవితకాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము ఒకటికి రు. 10-0-0, వి. పి చార్జీ 0-10-0.

| | | | |
|---|---|---|---|
| పెద్దసైజు గాజులు | 2 అం. పైబడినవి జత 1-కి | | రూ. 20-0-0 |
| మధ్యమసైజు గాజులు | $1\frac{3}{4}$ అం. నుండి 2 అం. లోపల జత 1-కి | | రూ. 15-0-0 |
| బేబీ సైజు గాజులు | $1\frac{3}{4}$ అం. లోపల | జత 1-కి | రూ. 10-0-0 |

వి. పి. చార్జీలు 0-10-0.




టి. సి. నాగలింగప్ప అండ్ కో.,

280, వాల్‌టాక్సురోడ్, పి. టి., మద్రాసు.

ఏజంటు :—శ్రీ కె. యస్. తిమ్మప్ప శెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

మంత్రి వెళ్ళిపోయినాడు. అతనికి పట్టుదల యెక్కువయింది. గాయకుని ప్రియురాలిచేత ప్రయత్నంచేశారు.

ఆస్థానం వారిప్రయత్నాలవల్ల గాయకునికి వొళ్ళుమండింది. ఆగీతము యింక నా నోటిమీదగా అనను అని భీష్మించాడు.

అంతటితో అతనికి తృప్తికలగలేదు. రాజ్యమంతటా తనచేత ఆగీతము యెక్కడయినా యెప్పుడయినా అనిపిస్తే తన ఆస్తి మొత్తం యిస్తానని ప్రచారం చేయించాడు.


## చేతిపనుల
## వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పప్పరమెంట్లు, మందులు మొదలగునవి సులభముగాతయారుచేయుపరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

### కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులలో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీ వారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,
12, అరుణాచల మొదలివీధి, 18, బీటు, మద్రాసు.


రాజుగారికే ఆశ్చర్యంకలిగింది. ఆ గీతము అనిపిస్తే కొంతభూమి యిస్తానని రాజుగారు చాటించారు.

ఎంతోమంది ఎన్నోవిధాల ప్రయత్నం చేశారు. విఫలులైనారు.

ఒకనాడు గొల్లవాడువచ్చి నేను ఆయనచేత అనిపిస్తానన్నాడు. ఆ గీతము రాయించుకున్నాడు. దానిని ఆస్థానగాయకుడు పాడినట్లుగానే సాధనచేశాడు.

రాజుగారినీ మంత్రులనీ మారువేషాలలో కోనేటిఅవతల వుండమన్నాడు. గాయకుడు విహారము వస్తున్నాడు. గొల్లవాడు ఆయన రావటంచూసి ఆగీతం తనుచేసిన ప్రయత్నంతో పాడుతున్నాడు.

గాయకుడు విని విసుక్కున్నాడు "ఆ రాగమువేస్తే అర్థమేపోతుంది" అన్నాడు గాయకుడు.

"మరి"

"ఇదిగో విను" గాయకుడు పాడాడు. తన్మయత్వము వచ్చిందాతనికి లీనమైనాడు. సాహిత్యం మేళవించాడు.

పక్కనున్న రాజూ మంత్రీ వచ్చారు.

"ఇప్పుడు అన్నగీతము నా జన్మదినోత్సవంనాడు అంటె నీ నియమం పోతుందా" అన్నారు రాజుగారు.

గాయకుడు తలవొంచుకున్నాడు.